# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | సోమవారం, 22 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 283 | పేజీలు 06 | వెల : 6/-


## ఆగస్టు 15కు తప్పకుండా

# రూ.2లక్షల రుణమాఫీ

### శ్రీలక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా మాటిస్తున్న : సీఎం రేవంత్‌రెడ్డి

- ప్రతి క్వింటా మరి ధాన్యానికి రూ.500ల బోనస్ ప్రకటిస్తా
- రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్‌కి ఎంతో కీలకం
- ఎందరో అమరవీరుల పోరాటాల గడ్డ భువనగిరి ఖిల్లా
- సాయుధ రైతాంగ పోరాటాలకు, నైజాం, రజాకార్ల నుండి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి కలిగించింది ఎర్రజెండాలే
- మతతత్వ మోడీ, మాటల కేడి కేసీఆర్ దొందు దొందే
- కూతురు కవిత బెయిల్ కోసం భువనగిరిలో క్యామను అభ్యర్థి ఉంచి బిజెపికి పరోక్ష మద్దతు?
- ప్రభుత్వానికి కూలగొడతా అంటూ సొల్లు కూతలు
- కెసిఆర్ కూలుస్తే లావులో తొండలను వదిలి భువనగిరిలో కొట్టిపిస్తా
- భువనగిరి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

జరగబోవు పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో కీలకం. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను చేతుల్లో పెట్టుకొని నిర్వహిస్తున్న ఆరాచక, విధ్వంసకర పాలన నడుము విరిగొట్టేందుకు ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయి. ఇండియా కూటమి అత్యధిక ఎంపీ స్థానాలను గెలుచుకుంటే దేశానికే దిక్సూచి లాంటి మహా నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే అవకాశం ఉందని అందుకోసం మెజార్టీ ఎంపి స్థానాలను గెలిపించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ఆదివారం చేపట్టిన భారీ రోడ్ షో కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పోతున్నామని అందులో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా వాగ్దానం చేస్తున్న 15 ఆగస్టున రైతులకు రెండు లక్షల రుణమాఫీ, క్వింటా వరి ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తానని, యాదాద్రిని యాదగిరిగుట్ట గా మారుస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాలుగా ప్రజలకు ఏ ఒక్క హామీని అమలు చేయనీ మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలైన ఈడి, సిబిఐ, ఇన్‌కమ్ టాక్స్ వంటి సంస్థలను గుప్పిట్లో ఉంచుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని నిశితంగా ఆరోపించారు. సాక్షాత్తు పార్లమెంటులో ప్రధాని మోడీ పార్లమెంట్ తలుపులు పెట్టి తెలంగాణను సోనియా గాంధీ ప్రకటించిందని, తల్లి తెలంగాణను అవమాన పర్చిన నరేంద్ర మోడీ తెలంగాణ ప్రజల ఓట్లు అడిగే హక్కు కోల్పోయారని ఆయన దుయ్యబట్టారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని భువనగిరి ప్రాంతానికి ఏలిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గుర్తుకు రావడమే గాక దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, బద్దం నరసింహారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, ధర్మ విక్షం, కొండా లక్ష్మణ్ బాపూజీ, వంటి స్వతంత్ర సమరయోధులు, మహనీయులు గుర్తుకొస్తుంటారని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో హైదరాబాద్ సంస్థానంలోని ఆదిలాబాద్ జిల్లాలో కొమరం భీమ్ జల్ జమీన్ జంగల్ అనే నినాదంతో భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం నాడు మొదలుపెట్టిన పోరాటాల స్ఫూర్తి ఈ ఉమ్మడి నల్గొండ గడ్డపై చేసిన

మిగతా 6లో..

## 2047నాటికి వికసిత భారత్

### మోదీ గ్యారంటీతో ముందుకెళుతున్నాం



- 70 ఏళ్ల అవినీతి,అక్రమాలను సరిదిద్దుతున్నాం
- మూడు దశాబ్దాల తర్వాత దేశానికి ఓ సుస్థిరమైన ప్రభుత్వాన్ని అందించా
- తెలుగులో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన కేంద్రమంత్రి జి.కిషన్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశంలో ఏడు దశాబ్దాలుగా పేరుకుపోయిన అవినీతి, అక్రమాలు, అన్యాయం, బంధు ప్రీతిని సరిదిద్దే పనిని మోదీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం నిబద్ధతతో చేస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ మోదీ గ్యారంటీతో ముందుకెళుతున్నామని వివరించారు. పదేళ్ల మోదీ పాలనలో ఉగ్రదాడులు పూర్తిగా తగ్గిపోయాయని, దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడిందని, ఇప్పుడు నక్సలైట్ల భరతం పడుతున్నామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలుగులో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను ఆయన ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అవినీతిపరులు జైలుకు పోతున్నారని, మోదీ ప్రభుత్వం అవినీతిపై ఉక్కుపాదం మోపిందన్నారు. ఇదే ప్రజలకు మోదీ ఇస్తున్న గ్యారంటీ అని చెప్పారు. భారత్ ప్రపంచ ఐదోఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, త్వరలో మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందన్నారు. అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం, ఉండేందుకు ఇల్లు ఇదంతా ఇది మోదీ గ్యారంటీ అని, మూడోసారి మోదీ ప్రధాని అయితే చేపట్టే కార్యక్రమాలను వివరించారు.

### అది రాహుల్‌గాంధీ అన్యాయపత్రం: కె.లక్ష్మణ్

కాంగ్రెస్ మేనిఫెస్టోను రాహుల్‌గాంధీ అన్యాయపత్రంగా ప్రజలు అభిప్రాయపడుతున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రవేశపెట్టిన సంకల్పపత్రాన్ని ప్రజలంతా మోదీ గ్యారంటీ అంటున్నారన్నారు. యూపీఏ పాలనలో దేశం భ్రష్టుపట్టిందని, ప్రజలు మార్పు కోసం మోదీని ఎంచుకున్నారని చెప్పారు. యూపీఏ హయాంలో రూ.12 లక్షల కోట్ల కుంభకోణాలు జరిగాయని, ఇండి యాకూటమి పేరుతో ఇప్పుడు మరోసారి మోసం చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ముస్లింలీగ్ మేనిఫెస్టో మాదిరిగానే ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, ప్రకాశ్ రెడ్డి, కొల్లి మాధవి తదితరులు పాల్గొన్నారు

## దేశంలో 90 శాతం నిరుద్యోగ యువత

### మోడీ హామీ అవసరం లేదు.. రాజ్యాంగ హామీ కావాలి

### ఇండియాకు ఓటుతోనే దేశ రక్షణ



ఆలోచించి ఓటు వేయండి : రాంచీలో ఇండియా ఫోరం నేతల పిలుపు

న్యూఢిల్లీ : బీజేపీ ఓటమి ఖాయమైందని, ఆ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందని ఇండియా బ్లాక్ నేతలు స్పష్టం చేశారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, జారండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం జారండ్ రాజధాని రాంచీలో ప్రభాత్ తారా గ్రౌండ్ వేదికగా ఇండియా ఫోరం న్యాయ తిరుగుబాటు మెగా ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీకి జారండ్‌లోని అధికార జారండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) నాయకత్వం వహించింది. వేదికపై అరవింద్ కేజ్రీవాల్, హేమంత్ సోరెన్‌లకు ప్రత్యేకంగా రెండు కుర్చీలను ఖాళీగా ఉంచారు. ఇందులో పాల్గొన్న జెఎంఎం కార్యకర్తలు సోరెన్ మాస్కులు ధరించి వచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "జైలు కా తాలా టూటేగా, హేమంత్ సోరెన్ చుటేగా" (జైలు తాళం పగలగొడతాం. హేమంత్ సోరెన్‌ను విడుదల అవుతారు), "జారండ్ ఝుకేగా నహీ" (జారండ్ తలవంచదు)" వంటి నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, జెఎంఎం అధినేత శిబు సోరెన్, కేజ్రీవాల్ భార్య సునీతతో పాటు హేమంత్ సోరెన్ భార్య కల్పన సోరెన్, పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్, ఆర్‌జేడీ నేత, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. అనారోగ్యం కారణంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గైర్హాజరయ్యారు.

### బీజేపీ తుడిచిపెట్టుకుపోతుంది : ఖర్గే

వచ్చే ఎన్నికల్లో బీజేపీ తుడిచిపెట్టుకుపోతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. "మేము ప్రజలకు భయపడుతాము. ప్రధాని మోడీ లాంటి నాయకులకు కాదు. ఇద్దరు ముఖ్యమంత్రులను జైలులో పెట్టడం వల్ల మేం భయపడం. ఇండియా బ్లాక్‌తో విడిపోవడానికి నిరాకరించనందుకు హేమంత్ సోరెన్‌ను జైలుకు పంపించారు. వారు మమ్మల్ని ఇసుక కింద పాతిపెట్టినా, మేము పైకి వస్తూనే ఉంటాం. రామ మందిర శంకుస్థాపన, పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ముర్మును ఆహ్వానించకుండా ప్రధాని అవమానించారు. గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తే బీజేపీ తుడిచిపెట్టుకుపోతుంది. ఉపాధి, రైతుల ఆదాయంపై ప్రధాని మోడీ అబద్ధాలు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో మహాఘట్‌బంధన్‌కు ఓటు వేయండి. ఎవరికీ భయపడవద్దు. మోడీని ఎన్నికల్లో ఓడిపోనివ్వండి" అని అన్నారు.

మిగతా 6లో..

## 24న తెలంగాణ ఇంటర్ ఫలితాలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలు ఈ నెల 24న విడుదల కానున్నాయి. ఉదయం 11 గంటలకు విడుదల చేస్తామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రథమ, ద్వితీయ ఏడాది పరీక్ష ఫలితాలను ఇంటర్ బోర్డు ఒకేసారి వెల్లడించనుంది. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలను ప్రభుత్వం నిర్వహించింది. ఈ పరీక్షలకు దాదాపు 10 లక్షల మంది హాజరయ్యారు. మార్చి 10 నుంచి ఈ నెల 10 వరకు మూల్యాంకనాన్ని పూర్తి చేశారు. గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం 15 రోజుల ముందుగానే ఫలితాలు ప్రకటించనున్నారు. మార్కుల నమోదులో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. ఈ నెల మొదటి వారంలో ఓఎంఆర్ షీట్ల డీ కోడింగ్ చేశారు. మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత అన్ని విధాలా పరిశీలన చేశారు. ఎలాంటి సమస్యలు లేకపోవడంతో ఫలితాలను విడుదల చేయనున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
22-04-2024



## ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున బాన్సువాడ పట్టణంలో గల ఎస్సీ బాలికల వసతి గృహంలో మహనీయుల జయంతి మాసం పురస్కరించుకుని ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మహాత్మా జ్యోతిరావ్ ఫూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి భాపూలే బాల బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు ఉచితంగా బోధించడమే కాకుండా,నిమ్న వర్గాల వారు చదువుకొని చైతన్యం కావాలని ,అంటారని తనం,అస్పృశ్యత నిర్మూలనకు కృషి చేశాడు.ఆధునిక భారత దేశ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికి ఓటు హక్కు,వితంతువులు పునర్ వివాహ%శీ% చేసుకొనే హక్కు, ఆడపిల్లలకు ఆస్తిలో సమాన వాటా,విడాకులు పొందే హక్కు,మహిళ ఉద్యోగులకు మెటర్నిటీ సెలవులు ,,అగ్ర వర్ణ పేదలకు బీసీ ,ఎస్సీ ,ఎస్టీ, అని కులలో ఉన్న పేదవారికి రిజర్వేషన్లు కల్పించి,రాజకీయ,ఆర్థిక అన్నిమరియు వివిధ రంగాలలో కుల,మత,లింగ,వర్ణ, ధనిక,పేద బేధం లేకుండా అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నవ భారత నిర్మాత అని,బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ ఉప ప్రధానిగా భారత దేశ ప్రజలకు సేవలందించారని ఇలాంటి మహనీయుల సేవలను ,త్యాగాలను గుర్తుచేసుకుని,చిన్న నాటి నుండి విద్యార్థులు బాగా చదుకొని ఉన్నత స్థాయిలో ఉండి, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారి గంగాసుధ, ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు శ్రీదేవి,కుమ్మరి సాయికుమార్, ,పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇంటి బిల్లులను ప్రభుత్వం లబ్ధిదారులకు ఇయ్యకపోతే

# అమరణ నిరాహారదీక్ష చేస్తా.. అవసరమైతే ప్రాణత్యాగం చేస్తా

### నన్ను నమ్ముకుని పేదలు అప్పులు చేసి ఇండ్లు కట్టుకున్నారు. వారి బాధ నేను చూడలేను భావోద్వేగంతో పోచారం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్, కోటగిరి, రుద్రూరు మండల కేంద్రాలలో జరిగిన రోడ్ షో, కార్నర్ మీటింగ్ లలో జహీరాబాద్ బారాస పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ తో కలిసి పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ.. బారాస ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళు బాన్సువాడ నియోజకవర్గానికి మాత్రమే మంజూరు అయ్యాయి.అందులో 10,000 ఇళ్ళ నిర్మాణం పూర్తయింది. డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించుకున్న పేద లబ్ధిదారులకు బారాస ప్రభుత్వంలో రూ. 400 కోట్ల బిల్లులు ఇప్పించాను. ప్రభుత్వం మారిన తరువాత పెండింగ్ లో ఉన్న రూ. 26 కోట్ల బిల్లులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మంత్రిని కోరితే ఆయన అంగీకరించారు. తరువాత ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆ మంత్రి దగ్గరకు వెళ్ళి బిల్లులు ఇవ్వొద్దని చెప్పారట. బారాస ప్రభుత్వంలో రూ. 400 కోట్ల బిల్లులు ఇప్పించాను. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 30 కోట్ల బిల్లులను ఇవ్వడం లేదు.నన్ను నమ్ముకుని పేదలు అప్పులు చేసి ఇండ్లు కట్టుకున్నారు. వారి బాధ నేను చూడలేను.పార్లమెంట్ ఎన్నికల లోపు బిల్లులు రాకపోతే మే 13 ఓటింగ్ తరువాత లబ్ధిదారులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తాను.అయినా ప్రభుత్వం స్పందించక బిల్లులు ఇయ్యకపోతే అమరణ నిరాహారదీక్ష చేస్తాను, అవసరమైతే ప్రాణత్యాగం చేస్తాను. పేదల కోసం నాకు ఇంతకు మించి మరో ప్రత్యామ్నాయం లేదు..కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చూసి ఆశపడి ప్రజలు ఓట్లు వేశారు. కానీ ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ ఇంతవరకు హామీలు అమలు కాలేదు.రైతుబంధు ఎకరాకు రూ. 15,000,కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇయ్యలేదు.అదేవిధంగా ఆసరా పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4000 ఇస్తామన్నారు. 24 గంటల కరంటు ఇస్తామన్నారు.కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకంలో ఆడబిడ్డకు లక్షా పదహారు వేల రూపాయలతో పాటుగా తులం బంగారం కూడా ఇస్తామన్నారు. ఒక్కరికీ కూడా ఇవ్వకుండా నా అక్కా చెల్లెలను మోసం చేస్తున్నారు.డిసెంబర్ 9న ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేస్తాను, రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇప్పటి వరకు లేదు. రైతులను మోసం చేశారు.200 యూనిట్ల వరకు కరంటు ఫ్రీ అన్నారు, లేదు. రూ. 500 కు గ్యాస్ సిలిండర్ ఇస్తా అన్నాడు. ఎక్కడా లేదు.ఇందులో ఏది కూడా అమలు చేయడం లేదు. హామీలు ఇచ్చి మోసం చేసిన రేవంత్ రెడ్డికి ప్రజలు ఓటు తో బుద్ది చెప్పాలి.బాన్సువాడ నియోజకవర్గంలో గత పదేళ్ళలో ప్రజలు అడిగిన, కోరిన పనులన్ని చేశాను.గతంలో నిజాంసాగర్ కాలువ ఆయకట్టులో చివరి ఆయకట్టుకు సరిగ్గా నీరందేది కాదు.బారాస ప్రభుత్వంలో కాలువలకు లైనింగ్ చేయించాను.గత పది సంవత్సరాలలో గుంట పంట కూడా ఎండిపోకుండా మంచిగా పంటలు పండించుకున్నాం.మోడీ అబద్ధాలు చెప్పడం తప్ప, ప్రజలకు చేసింది ఏమీ లేదు.బిజెపి పార్టీ అభ్యర్థి బిబి పాటిల్ గత పదేళ్ళు ఎంపీ గా ఉండి ఏనాడు గ్రామాలకు వచ్చి ప్రజలకు సేవ చేయలేదు.బలహీన వర్గాల బిడ్డ అనీల్ కుమార్ ను మనమందరం కష్టపడి గెలిపించి పార్లమెంట్ కు పంపించాలి.అందరం కారు గుర్తుపై ఓటు వేసి బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని ఓటర్ మహాశయులను కోరారు.లి బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ మాట్లాడుతూ...అవకాశం ఇవ్వండి, మీకు సేవ చేస్తాను.మీ గొంతై ప్రజా సమస్యలను పార్లమెంట్ లో వినిపిస్తా. ఇంతకు ముందు 10 సంవత్సరాలు ఎంపీ ఉన్న వ్యక్తి, అంతకు , 5 ఏళ్ళు ఉన్నవారు ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు.ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ పరిష్కారానికి పరిశ్రమలు రావలి.నూతన రైల్వే ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం బారాస పార్టీ ఇన్చార్జ్, మాజీ డిసిసిబి చైర్మన్, పోచారం భాస్కర్ రెడ్డి, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, తోపాటు మండల గ్రామాల బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## పలు శుభ కార్యలలో పాల్గొన్న మాజీ పోచారం శ్రీనివాస్ రెడ్డి

### మాజీ ఎన్ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలో పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రెడ్డి, బారాస పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని సరయు గార్డెన్ లో బొప్పాపూర్ గ్రామస్థులు రుద్రూర్ జడ్పిటిసి నారోజి గంగారం సోదరుడు నారోజీ గంగాధర్ టీచర్ కుమార్తె సుస్మిత వివాహానికి హాజరై నూతన వధూవరులు సుష్మిత - తరుణ్ లకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.మోస్రా మండల కేంద్రంలోని మోటాడి రెడ్డి సంఘంలో మోస్రా ఎంపీపీ పిట్ల శ్రీరాములు మేనల్లుడు మొండి గంగాధర్ కుమారుడు భాస్కర్ వివాహానికి హాజరై నూతన వధూవరులు భాస్కర్ - వసుద లకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ మండలం సంగోజీపెట్ గ్రామం మార్దండి బాలరాజు కుమార్తె స్వాతిక వివాహానికి హాజరై నూతన వధూవరులు స్వాతిక - రామకృష్ణ లకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వివాహాది శుభకార్యాలలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం వెంట ఉన్నారు.

## అభిష్ట ఆంజనేయ స్వామి ప్రాణ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న

### మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి,

### మాజీ ఎన్ డి సి సి బి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.....



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని తాడ్కోల్ డబుల్ బెడ్ రూం కాలనీలో నూతనంగా నిర్మించిన అభిష్ట ఆంజనేయ స్వామి హనుమాన్ దేవాలయంలో ఆదివారం జరిగిన హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవంలో పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి . ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు పూలమాల శాలువాతో అతిథులకు ఘనంగా సన్మానించారు. ఆయన వెంట బాన్సువాడ నియోజకవర్గ బారాస పార్టీ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు డి అంజిరెడ్డి ,పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, హనుమాన్ మాలధారణ స్వాములు, భక్తులు, తదితరులు ఉన్నారు.

## అవినీతి కాంట్రాక్టర్ల నుండి డబుల్ బెడ్ రూమ్ బిల్లులు

### వాపస్ తీసుకొని నిరుపేదలకు న్యాయం చేసి నిజాయితీ నిరూపించుకోండి

### మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

వర్ని మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఏనుగు రవీందర్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్, ఏనుగు రవీందర్ రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నిన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల బిల్లులను ప్రభుత్వం చెల్లించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగానికి కూడా సిద్ధమని చెప్పడాన్ని ఖండిస్తూ, ఈ వయసులో ఇలాంటి అబద్ధాలు మాట్లాడటం సమంజసం కాదని, గత ప్రభుత్వంలో పోచారం అనుచరులు ఆ బిల్లులని కాంట్రాక్టర్ల ద్వారా విడుదల చేయించుకొని, గత ఎన్నికల్లో వాడుకోవడం జరిగింది. పోచారం నిజాయితీ ఉంటే బిల్లులను లబ్ధిదారులకు పోచారం అనుచరులైన కాంట్రాక్టర్ల దగ్గర నుండి ఇప్పించాలని, లేనిపక్షంలో నాపై చేసిన ఆరోపణలను విరమించుకొని లబ్ధిదారులకు క్షమాపణ చెప్పాలని అన్నారు . పోచారం ఇలాంటి మొసలి కన్నీళ్లు ఎన్ని కార్చిన నియోజకవర్గం ప్రజలు ఇక మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని ఇలాంటి అబద్ధాలు ఆడకుండా ఆ బిల్లులని ఇప్పించి లబ్ధిదారులకు మేలు చేయాలని కోరుతున్నానని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు , ఎంపీపీ లక్ష్మీ మేక వీర్రాజు , మాజీ ఎంపీపీ బద్యా నాయక్ , టౌన్ అధ్యక్షులు మొయిన్ ,డిసిసి డెలికేట్ రాజారెడ్డి ,గంగా ప్రసాద్ అడ్వకేట్, బానోత్ రమేష్ ,సొసైటీ డైరెక్టర్ గంగప్ప, రెడ్డి రాంబాబు, కోనేరు సురేష్, కంది శ్యామ్ ,మాజీ ఎంపీటీసీ హరి, నాయకులు, కార్యకర్తల తోపాటు బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## సముద్రంలో కూలిన రెండు జపాన్ నేవీ హెలికాప్టర్లు

జపాన్‌కు చెందిన రెండు నేవీ హెలికాప్టర్లు శనివారం రాత్రి పసిఫిక్ మహా సముద్రంలో కూలిపోవడంతో ఒకరు ప్రాణాలు కోల్పోవగా, మరో ఏడుగురు గల్లంతయ్యారు. వీరికోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఆదివారం ఉదయం 12 యుద్ధ నౌకలు, ఏడు విమానాలు గాలించడానికి బయలుదేరాయి. జపాన్ తీర రక్షణ గస్తీ బోట్లు, విమానాలు కూడా గాలింపులో పాల్గొన్నాయి. ప్రమాదానికి గురైన రెండు హెలికాప్టర్లలో ఒక్కో దానిలో నలుగురేసి నావికులు ఉన్నారు. టోక్యోకు దక్షిణాన 600 కిమీ దూరంలో ఇజు దీవుల్లో ఈ ప్రమాదం జరిగిందని జపాన్ రక్షణ మంత్రి మినోరు కిహారా విలేఖరులకు చెప్పారు. మారిటైమ్ సెల్ఫ్‌డిఫెన్స్ ఫోర్స్ నుంచి ఈ రెండు ఎస్‌హెచ్ 60 కె చాపర్స్ ఒక్కోటి నలుగురేసి నావికులతో శిక్షణ కోసం బయలుదేరాయని, తొరిషిమా ద్వీపం దగ్గర శనివారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత కమ్యూనికేషన్ కోల్పోయాయని చెప్పారు.

## కొయ్యగుట్టలో బిజెపి ఇంటింటా ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రూరల్ మండలంలోని కోయగుట్ట గ్రామంలో గల 249వ పోలింగ్ బూతులో ఆదివారం బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ నాయకత్వాన్ని బలపరుస్తూ, కమలం పువ్వు గుర్తుకే తమ ఓటు వేసి మూడవసారి నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రిగా ఎన్నుకోవాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దావుగారి డాక్కయ్య, తోపాటు బిజెపి నాయకులు చీకట్ల రాజు, రాజాసింగ్, పూసల వినోద్, నరేష్ నాయక్ తోపాటు తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## దళితులను మోసం చేస్తున్న సీఎం

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగిని శంకర్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్





దళితులను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగనిశంకర్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీలకుఎంపీ సీట్లు ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి పార్లమెంటుకు పంపుతామని చెప్పి ఇప్పటివరకు ప్రవేశ పెట్టలేదని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఇంచార్జ్ ఎల్లారెడ్డి ఇంచార్జ్ సుధాకర్, రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జనగాం గ్రామ ప్రధాన కార్యదర్శి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న జడ్పిటిసి

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



నారాయణపురం మండలంలోని జనగాం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ గ్రామ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజయ్య వారి కుమారుడు వివాహ వేడుకలో పాల్గొన్న నారాయణపురం మండల జడ్పిటిసి గారు వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్ గారు మరియు జనగాం గ్రామం సింగిల్ విండో డైరెక్టర్ గడ్డం పెంటయ్య మాజీ ఉపసర్పంచ్ వంగూరు శ్రీశైలం యాదవ్ మాజీ వార్డు సభ్యులు గడ్డం నరేష్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల అధికార ప్రతినిధి గడ్డం ముత్యాలు సీనియర్ నాయకులు మంచాల బాలరాజ్ నరసింహులు మరియు వివిధ నాయకులు పాల్గొన్నారు..

## 26నుండి రేణుక ఎల్లమ్మ కల్యాణ ఉత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి ఆలయంలో రేణుక ఎల్లమ్మ, జమదగ్ని కల్యాణ మహెూత్సవ కార్యక్రమాలను ఈనెల 26 నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఎడపల్లి కైండిన్య గౌడ సంఘం నాయకులు తెలిపారు.ఆదివారం రేణుక ఎల్లమ్మతల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్యాణ మహెూత్సవ కార్యక్రమాలకు సంబందించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. కల్యాణ మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా ఈనెల 26 న గ్రామంలోని గౌడ కులస్తుల ఇండ్లలో జోగుఎత్తుట,ఈ నెల 27న మండలంలోని ఏడు ఊర్లలో జోగెత్తుట, 28న వేయికండ్ల బోనం సమర్పణ, పోచమ్మ తల్లికి బోనాలు, జంతుబలుల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. 29వ తేదీన ఎడంత్రాల బోనం సమర్పణ, ఎరుకల బుట్టి ఎదుర్కోళ్ళు, ఎల్లమ్మకు బోనాల సమర్పణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30వ తేదీన అమ్మవారి కల్యాణం, సత్యన బోన



ఎదుర్కోళ్ళు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం నాయకులు ఎల్లాగౌడ్, పుట్ట నరసాగౌడ్, మల్లగౌడ్, నటరాజ్ గౌడ్,కేసరి రవిగౌడ్, పుట్ట అశోక్ గౌడ్, ప్రభాకర్ గౌడ్,ఆర్ స్వామిగౌడ్,వంగ వెంకట్,స్వామి గౌడ్, తదితరులు ఉన్నారు.

# కదం తొక్కిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ దళం

**బైక్ ర్యాలీలో పాల్గొన్న అశేష జనవాహిని..**

**చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి**

**జి.రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం.. జగదీశ్వర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి మద్దతుగా నిర్వహించిన బైక్ ర్యాలీలో అశేష జనవాహిని పాల్గొన్నారు..రాహుల్ గాంధీ అదినాయకత్వాన్ని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచే విధంగా చేవెళ్ల పార్లమెంట్ లో భారీ మెజారిటీ తో రంజిత్ అన్న ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్.. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పాపిరెడ్డి నగర్ హనుమాన్ ఆలయంలో పూజ కార్యక్రమంలో పాల్గొని కూకట్పల్లి డివిజన్ ఆస్బెస్టాస్ కాలనీ కమాన్ నుండి మొదలైన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు..కూకట్పల్లి డివిజన్ ఆస్బెస్టాస్ కాలనీ నందు మొదలయి,వివేకానంద నగర్ డివిజన్,అల్విన్ కాలనీ డివిజన్,హైదర్ నగర్ డివిజన్,మియపూర్ డివిజన్ మీదుగా చందనగర్ డివిజన్ వరకు సాగిన బైక్ ర్యాలీ లో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గారికి మద్దతు గా నిలిచి చేవెళ్ల లో రంజిత్ అన్న గెలుపు ని ఎవరు ఆపలేరని,శేరిలింగంపల్లి నుండి భారీ మెజారిటీ అందించే దిశగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి ఉంటుందని చాటారు.దేశానికి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఇపుడున్న పరిస్థితుల్లో చాలా అవసరం అని, కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే దేశంలోని పేద,అట్టడుగు వర్గాల ఉన్నతి కోసం కృషి జరుగుతుందని తెలిపారు నాయకులు.రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరిచే విధంగా చేవెళ్ల పార్లమెంట్ లో భారీ మెజారిటీ తో రంజిత్ అన్న ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్..

# స్నేహ సొసైటీలో నిర్వహిస్తున్న సేవలు ఆమోఘం

**నిర్వాహకులు సెక్రెటరీ సిద్దయ్యను అభినందించిన అధ్యక్షుడు మహిపాల్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజ సేవే దృక్పథంగా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను చేపడుతున్న స్నేహ సొసైటీ ఫర్ రూరల్ కన్స్ట్రక్షన్ సెక్రటరీ డాక్టర్ ఎస్. సిద్దయ్య వారి సిబ్బంది చేసిన సేవలు అమోఘమని ఆ సంస్థ అధ్యక్షుడు ఎం. మహిపాల్ అభినందనీయ మన్నారు. అనేక కార్యక్ర మాలు చేపడుతూ అందరి మన్ననలు పొందిన ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్థానిక మారుతి నగర్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ కాన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 32వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎమ్. మహిపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహ సొసైటీ రానున్న కాలంలో దివ్యాంగుల సాధికారికతకు మరిన్ని సంక్షేమ పథకాలు చేపట్టి నిర్వహించారని చెప్పారు. ప్రతి ఒక్క కార్యక్రమానికి ప్రభుత్వ తోడ్పడుతూ ఉండాలని ఆయన కోరారు. స్నేహ సోసైటీ గత 32 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గుర్తింపు పొందని పేర్కొన్నారు. దీనికిగాను జాతీయ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డులను పొందడం గర్వించదగిన విషయమని తెలిపారు. మూడు సంవత్సరాలుగా రావలసిన నిధులు పూర్తిస్థాయిలో రాక కొంత ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. దీనికిగాను ప్రణాళిక బద్ధంగా వనరులను సమకూర్చుకోవాలని తెలియజేశారు. ఇరు ప్రభుత్వాలు తాము చేస్తున్న సేవలను గుర్తించి మరిన్ని నిధులను కేటాయించి పూర్తి సహాయ సహకారాలను అందించాలని కోరారు. స్నేహ సొసైటీ అందించే ప్రతి కార్యక్రమం అందరికీ ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య గత వార్షిక నివేదికను సర్వసభ్య సమావేశానికి సమర్పించారు. ఈ నివేదికలో సంవత్సరంలో 2023-24 కు గాను స్నేహ సొసైటీని చేపట్టి దాంట్లో నిర్వహించిన కార్యక్రమ నిర్వహణకు నిర్మించబడ్డ సిబ్బంది సంస్థ ఆదాయం వ్యాయం, సాధించిన విజయాలను మన విజయం సాధించిన విజయాలను విజయాలను సభకు తెలియజేశారు. అనంతరం స్నేహ సొసైటీ ప్రిన్సిపల్ జ్యోతి మానసిక వికలాంగుల పాఠశాలకు సంబంధించిన విషయాలను తెలియజేశారు. ఈ వార్షిక సమావేశంలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ కన్స్ట్రక్షన్ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో హనుమాన్ జన్మోత్సవ బ్రహ్మోత్సవాలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని నర్సిరోడ్ లో గల శ్రీ మారుతి మందిరంలో హనుమాన్ జన్మోత్సవ బ్రహ్మోత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం నుండి మంగళవారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఆదివారం మారుతి మందిరంలో ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మ చేతుల మీదుగా గణపతి పూజ, పుణ్యవచనము, స్థాపిత దేవత పూజ, మన్యసూక్త అభిషేకము, ఆకుపూజ,హారతి మంత్రపుష్ప పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాలదారులకు, విచ్చేసిన



భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు..

**సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్),**

**ఎం. భీమ్ రావు సీఎం సమక్షంలో చేరిక**

**ధన్యవాదాలు తెలియజేసిన మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి...**


టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి చెందిన పలువురు నాయకులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ఈ నేతలు కొంతకాలంగా స్తబ్దతగా ఉన్నారు. అయితే ఎమ్మెల్సీ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి భర్త పట్నం మహేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అంగీకరించారు. ఇందులో భాగంగా గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్), మొలుగు భీమ్ రావు, తులసి వర్ధన్ రావు, రామాంజన్ రెడ్డి, కొమ్ము బాబు, జాన్ తదితరులకు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని, కూకట్ పల్లి కి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు వారిని అభినందించారు. దేశాలు మాట్లాడుతూ పట్నం మహేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ, కూకట్పల్లి ఇన్చార్జి అయిన బండి రమేష్ కి, కూకట్పల్లి కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి కి ,కూకట్పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి కి ,కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా పేరుపేరునా వీరికి ధన్యవాదాలు తెలియజేశారు...

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్ద గౌని రామ్మోహన్ గౌడ్, ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న గౌడ్ పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాజకీయాలు హీట్ ఎక్కుతున్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గంలో తాజాగా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న గౌడ్ సమక్షంలో బంజారా కాలనీ గోవర్ధన్ నాయక్ ఆధ్వర్యంలో బంజారా కాలనీ అంబేద్కర్ నగర్ వాసులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. హయత్ నగర్ డివిజన్ బంజారా కాలనీకి చెందిన సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీ బస్తీ అధ్యక్షులు తోపాటు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది.ఈ సందర్భంగా బంజారా కాలనీకి విచ్చేసిన ముద్ద గౌని రామ్మోహన్ గౌడ్, ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న గౌడ్ కు హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ధనవత్ శ్రీనివాస్ నాయక్ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ముద్దగౌని దంపతులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని అందుకే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుంటుందని అన్నారు.

# డియస్పిఎంపీ అభ్యర్థి నామినేషన్ కారక్రమాన్ని వియవంతం చేయండి

**మండల అధ్యక్షులు రమేష్ మహారాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



నిజామాబాద్ ఎం పి ధర్మసామాజ్ పార్టీ అభ్యర్థి కండెల సుమన్ మహారాజ్ నామినేషన్ రేపు 23 04 2024 మంగళవారం ఉదయం 10-00 గంటలకు యుంటుంది. కనుక ఈ సందర్భముగా నిజామాబాద్ లో ధర్మసామాజ్ పార్టీ ఆధ్వర్యములో భారిర్యాలి నిర్వహించబడుతుంది. ఇట్టి కార్యక్రమాన్ని మాక్లూర్ మండల ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాక్లూర్ మండల ధర్మసామాజ్ పార్టీ అధ్యక్షులు రమేష్ మహారాజ్ తెలిపారు.

# రాష్ట్రస్థాయి కవి గాయక సమ్మేళనంలో "ఘనపురం"




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

హైదరాబాద్ పుచ్చపల్లి సుందరయ్య విజ్ఞాన భవన్లో ఆదివారం నాడు జరిగిన రాష్ట్రస్థాయి కవి గాయక సమ్మేళనంలో నిజామాబాద్ కు చెందిన ఘనపురం దేవేందర్ పాల్గొని "పోలికేక" అనే కవితను వినిపించారు. సమూహ సంస్థ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ కవి సమ్మేళనంలో పాల్గొని దేశంలో రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ప్రజలను కార్యోన్ముఖులను చేయాల్సిన బాధ్యత కవులు, కళాకారులపై ఉందన్నారు. దాసోజు లలిత అధ్యక్షత వహించిన ఈ కవి సమ్మేళనంలో డాక్టర్ కోయి కోటేశ్వరరావు, భరత్, ఇస్తారి, కస్తూరి ప్రభాకర్, హథీరామ్ సభావట్, తదితరులు కవిత గానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కాత్యాయని విద్మహే , డాక్టర్ నాళేశ్వరం శంకరం, డాక్టర్ చమన్ సింగ్, యాకూబ్, డాక్టర్ బెల్లం కొండ సంపత్కుమార్, కందుకూరి శ్రీరాములు, డాక్టర్ సుంకి రెడ్డి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గతంలో చేసిన అభివృద్ధితోనే ఆత్మీయ పలకరింపు

**ఐటిఐ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసిన ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**

**మీరు ఎప్పటికీ మా లీడరే అంటూ వాకర్స్ మాటమంతీ**

**అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి నిజామాబాద్ అభివృద్ధికి పాటుపడతా**

**వాకర్స్ తో మమేకమైన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ లో గల ఐటిఐ గ్రౌండ్ లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తాతో కలిసి అక్కడ ఉన్న వాకర్స్ తో ముచ్చటించారు. మార్నింగ్ వాకింగ్ కు వచ్చిన వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి మంచి చెడు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితోటి కాసేపు క్రీడల్లో పాల్గొని వాకర్స్ తో కలిసి అల్పాహారం చేశారు. వచ్చే పార్లమెంటు ఎలక్షన్ లో తమకు మద్దతు ఇవ్వాలని వాకర్స్ ను కోరారు. ఈ సందర్భంగా వాకర్స్ అంతా బాజిరెడ్డి వద్దకు వచ్చి మీరు మాకు ఎప్పటికీ లీడరే అంటూ ఆయన చేసిన సహాయ సహకారాలు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ, రూరల్, ఆర్మూర్ నియోజక వర్గాల నుంచి ఇక్కడికి ఉద్యోగ రీత్యా, పిల్లల చదువుల కోసం నిజామాబాద్ లో స్థిర పడ్డారని, చాలా మంది తెలిసిన వారు ఆత్మీయంగా అహ్వానించడం చూస్తుంటే గతంలో నేను చేసిన సహాయం, మంచి పనులు కారణం అని, ఆ రోజు చేసిన సేవ కార్యక్రమాలు ఇలా మిమ్మల్లి నాకు మరింత దగ్గర చేశాయని అన్నారు. రానున్న కాలంలో జిల్లా ప్రజలకు మరింత సేవ చేస్తానని ఉద్యోగులు, విద్యావంతులు అర్థం చేసుకొని ఎంపీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీతూ కిరణ్, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, వివిధ ఉద్యోగస్తులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ జనగాం గ్రామ ప్రధాన కార్యదర్శి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న

**నారాయణపురం బి ఆర్ ఎస్ యువజన విభాగ అధ్యక్షులు**

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

నారాయణపురం మండలంలోని జనగాం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ గ్రామ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజయ్య వారి కుమారుడు వివాహ వేడుకలో పాల్గొన్న నారాయణపురం యువజన విభాగ అధ్యక్షులు ఆడెపు సురేష్ . మరియు జనగాం గ్రామం



సింగిల్ విండో డైరెక్టర్ గడ్డం పెంటయ్య. మాజీ ఉపసర్పంచ్ వంగూరు శ్రీశైలం యాదవ్. మాజీ వార్డు సభ్యులు గడ్డం నరేష్. గజం శ్రవణ్ కుమార్ నేత. కట్ట నరసింహ.మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల అధికార ప్రతినిధి గడ్డం ముత్యాలు సీనియర్ నాయకులు మంచాల బాలరాజ్ నరసింహులు మరియు వివిధ నాయకులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (22-04-24)_times of varha main (13-2).qxd 4/22/2024 5:54 AM Page 4



# నిజామాబాద్ అభివృద్ధిలో అరవింద్ విఫలం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి**

**కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలు చేస్తున్నారా**

**నిజామాబాద్‌కు స్మార్ట్ సిటీ గా అర్హత ఉన్నా అరవింద్ నిర్లక్ష్యంతో స్మార్ట్ సిటీ హెూదా రాలేదు**

**జగిత్యాలలో మామిడి మార్కెట్ ఏర్పాటు చేసింది నేనే**

**అభివృద్ధి చేయలేని అసమర్థ ఎంపీలుగా అరవింద్, కవిత**

**నాకు ఒక అవకాశం ఇవ్వండి.. నిజామాబాద్ పార్లమెంట్ ఓటర్లకు మనవి**

**పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఇదివరకు నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఎంపీగా వ్యవహరించిన అరవింద్ నిజామాబాదును అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశ వేణు ఆద్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిదులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న సందర్భంగా నిజామాబాద్ లో నిర్వహించే బహిరంగ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరు కానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ బహిరంగ సమావేశానికి వేలాది మంది తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహ అవసరాలకు 200 వరకు ఉచిత విద్యుత్, రు.500లకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వైద్య సదుపాయం ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు. రాబోయే ఖరీఫ్‌లో ఏటా ఎకరానికి 15000 రైతు భరోసా అందిస్తాం అన్నారు. అంతేకాకుండా వరి ధాన్యం క్వింటాల్ కు మద్దతు ధరకు అదనంగా రూ. 500 అందిస్తాం అన్నారు. దీంతోపాటు ఆర్థిక ఇబ్బందులూ ఉన్నా ప్రజల సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్నాం అని ఆయన చెప్పారు. అరవింద్ గత ఐదేళ్లలో ఎం చేశారో చెప్పిన తర్వాత ఇప్పుడు ఏం చేస్తారో చెప్పాలని సవాలు విసిరారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని గత ఎన్నికల్లో బాండ్ రాసిచ్చి ఐదేళ్లు గడిచినా బోర్డు ఏర్పాటుకు దిక్కు లేదన్నారు. పసుపు బోర్డు ఎక్కడ ఏర్పాటు చేస్తారో చెప్పకుండ దాట వేశారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఖాయిల పడిన పరిశ్రమలు తెరిచే అవకాశం ఉన్నప్పటికి అరవింద్ చక్కర కర్మాగారం ఎందుకు పునః ప్రారంభించలేదని ప్రశ్నించారు. నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేసెందుకు అన్ని అర్హతలు ఉన్నా ఎందుకు స్మార్ట్ సిటీగా ఏర్పాటుకు ఎందుకు కృషి చేయలేదని నిలదీశారు. శ్రీరామ చంద్ర మూర్తి ప్రతిరూపం వెంకటేశ్వర స్వామినీ దర్శించుకునేందుకు వెళ్లే భక్తుల కోసం రైల్వే లైన్ కరీంనగర్ నుంచి నిజామాబాద్ వరకు ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు. ఈ వైఫల్యాల వెనుక అన్నిటికీ అరవింద్ నిర్లక్ష్యమా.. కాదా.. అని ప్రశ్నించారు. ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్ రైల్వే లైన్ వేస్తే మరింత సౌకర్యం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా బోధన్ నుంచి బీదర్ లైన్ వేస్తే వాణిజ్య పరంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ముంబై రైల్ కు కనీసం జగిత్యాలలో హాల్టింగ్ లేదని ఇది అరవింద్ పని తీరుకు నిదర్శనం అని అద్దం పట్టారు. అరవింద్ కు ఉన్న అధికారం, పార్టీ నాయకులతో ఉన్న పరిచయాలు తన విలాస వంతమైన జీవితం కోసం ఉపయోగించుకుంటున్నారు అని ఆరోపించారు. ఆత్యంత పని చేయని ఎంపీగా అరవింద్, కవితను ఆదర్శంగా తీసుకుంటున్నారు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. బీడీ కార్మికుల కు పెన్షన్ ఇస్తున్నారా... ?గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నారా..? రైతులకు రుణ మాఫీ చేస్తున్నారా.. అని అరవింద్ ను నిలదీశారు. కాంగ్రెస్ తో బిజెపి కి పోలిక ఏమిటి అని అన్నారు. పదేళ్ల పాలనలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. చక్కర కర్మా గారం పునః ప్రారంభించెందుకు సీఎం రేవంత్ రెడ్డీ మంత్రి వర్గ కమిటీ ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. రైతులతో చర్చించినం, ఫ్యాక్టరీ సందర్శించినం, వచ్చే ఏడాది డిసెంబర్ లో చక్కర కర్మాగారం పునః ప్రారంభిస్తాం.. గతంలో నిజామాబాద్ లో పెట్రోల్ స్టాక్ పాయింట్ ఉండేది, రామగుండం నుంచి రోడ్ ద్వారా తీసుకు రావాల్సి ఉండడంతో భారం పడుతుందన్నారు. పెట్రోల్ స్టాక్ పాయింట్ పునః ప్రారంభిస్తే ప్రతి లీటర్ పై రు.2 తగ్గుతుందన్నారు. ఆగస్ట్ నాటికి ఆడబిడ్డకు నిజామాబాద్ సిటీ బస్సు సౌకర్యం కల్పిస్తాం, నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా గుర్తిస్తాం, నిజామాబాద్ లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కలశాల ఏర్పాటు చేస్తాం, ప్రభుత్వ ఇంజినీరింగ్ కలశాల, వ్యవసాయ కలశాల ఏర్పాటు చేస్తాం అని ఆయన చెప్పారు. అంతేకాకుండా జగిత్యాలలో తాను 20 ఏళ్ల క్రితం మహిళా డిగ్రీ కలశాల ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ లో మెడికల్ కలశాల, తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు. నిజామాబాద్ లో పాస్ పోర్టు కార్యాలయాన్ని ఎం పీ గా మధు యాష్కీ గౌడ్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. దేశ భద్రత కోసం ఇందిరా గాంధీ చైనా, పాకిస్థాన్ పై యుద్ధం చేసిందని, ఖలిస్తాన్ ఉగ్రవాదులను అణచి వేసేందుకు ఇందిరా గాంధీ ప్రాణాలు త్యాగాలు చేసిందన్నారు. త్యాగాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ సొంతం ఉన్నారు.జగిత్యాల లో 2008 లో మామిడి మార్కెట్ ఏర్పాటు చేశానని, తెల్సుకుని మాట్లాడాలని, అరవింద్ సోయి ఉండే మాట్లాడుతున్నావా అని ప్రశ్నించారు. నిజామాబాద్ పార్లమెంటు ప్రజలు ఎం పీ గా తనకు అవకాశం ఇవ్వాలని జీవన్ రెడ్డీ కోరారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తవత్సలం, రామర్తి గోపి, విపుల్ గౌడ్, నరాల రత్నాకర్, జావిద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతం..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ శివారులోని బొర్ర గణపతి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని బైపాస్ రోడ్డు వద్ద గల బొర్ర గణపతి ఆలయంలో భక్తుడు గమరపేట శంకర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం చేపట్టారు. ముందుగా ఆలయంలో గణపతి దేవునికి ఆలయ అర్చకులు మధుసూదన్ శర్మ, మహేష్ శర్మ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ కింగ్స్‌పై గుజరాత్ గెలుపు..

### 3 వికెట్ల తేడాతో విజయం



పంజాబ్ కింగ్స్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. పంజాబ్ ధీటైన బౌలింగ్‌తో కట్టడి చేసినప్పటికీ నిలకడగా ఆడుతూ గుజరాత్ బ్యాటర్లు లక్ష్యాన్ని చేరుకున్నారు. 5 బంతులు మిగిలి ఉండగానే టార్గెట్ చేధించారు. 143 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన గుజరాత్ బ్యాటర్లు లక్ష్యాన్ని చేరుకునేందుకు చాలానే ప్రయాస పడ్డారు. శుభ్‌మన్‌గిల్ (35), సాయి సుదర్శన్ (31) ఇద్దరూ ఫర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలింగ్‌లో మిగిలిన బ్యాటర్లు అందరూ తేలిపోయారు. అయినప్పటికీ ఓవరాల్‌గా తలా కొంత స్కోర్ చేయడం జట్టుకు ప్లస్ అయ్యింది. ఇక చివరలో రాహుల్ తెవాటియా (31) విజృంభించడంతో 19.1 ఓవర్‌లోనే లక్ష్యాన్ని చేధించి.. పంజాబ్‌ను ఓడించారు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ దూకుడుగా ఇన్నింగ్స్ మొదలుపెట్టింది. కానీ పవర్ ప్లే పూర్తయ్యేలోపే తొలి వికెట్‌ను కోల్పోయింది. అప్పట్నుంచి పంజాబ్‌కు కష్టాలు మొదలయ్యాయి. ఏడో ఓవర్‌లో చివరి బంతికి రొస్సోవ్ (9).. ఎనిమిదో ఓవర్‌లో ఐదో బంతికి కరన్ (20) ఔటయ్యారు. ఈ రెండు వికెట్ల విషయంలో పంజాబ్ రివ్యూకు వెళ్లినప్పటికీ పంజాబ్‌కు వ్యతిరేకంగానే ఫలితం వచ్చింది. వరుసగా రెండు వికెట్లను కోల్పోవడంతో పంజాబ్ పరుగుల వేటలో నెమ్మదించింది. గుజరాత్ బౌలర్లను తట్టుకోలేక నిలకడగా ఆడుతూ వచ్చింది. దీంతో పవర్‌ప్లే పూర్తయ్యే సరికి 56 పరుగులు చేసిన పంజాబ్.. 10 ఓవర్లకు 74 పరుగులు మాత్రమే చేసింది. ఇక 11వ ఓవర్ నుంచి పంజాబ్ మళ్లీ వరుసగా వికెట్లను కోల్పోయింది. 11వ ఓవర్‌లో రెండో బంతికి లివింగ్‌స్టన్ (6) ఔటయ్యాడు. 12వ ఓవర్‌లో నాలుగో బంతికి జితేశ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 14వ ఓవర్‌లో ఆశుతోష్ (3) కూడా ఔటయ్యాడు. తొలి బంతికి రివ్యూ వెళ్లడంతో సానుకూల ఫలితం వచ్చింది. కానీ ఐదో బంతికి భారీ సిక్స్ కొట్టేందుకు యత్నించి క్యాచ్ ఔట్ అయ్యాడు. 16వ ఓవర్‌లో రెండో బంతికి శశాంక్ సింగ్ (8) కూడా ఔటయ్యాడు. 19వ ఓవర్‌లో చివరి బంతికి భారీ సిక్స్ కొట్టేందుకు ప్రయత్నించిన బ్రార్ (29) షారుక్‌ఖాన్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఇక చివరి ఓవర్‌లో హర్షల్ పటేల్ (0), భాటియా (14) వికెట్‌ను పంజాబ్ కోల్పోయింది. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 142 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. గుజరాత్ బౌలర్లలో సాయి కిశోర్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. నూర్ అహ్మద్, మోహిత్ శర్మ చెరో రెండు వికెట్లు తీయగా.. రషీద్ ఖాన్ ఒక వికెట్ తీశాడు. 143 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన గుజరాత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. నాలుగో ఓవర్‌లో నాలుగో బంతికి వృద్ధిమాన్ సాహా (13) ఔటయ్యాడు. 10వ ఓవర్‌లో మూడో బంతికి శుభ్‌మన్ గిల్ (35) ఔటయ్యాడు. రబాడా బౌలింగ్‌లో భారీ సిక్స్ కొట్టేందుకు యత్నించి లివింగ్‌స్టోన్‌కు క్యాచ్ ఇచ్చాడు. 11వ ఓవర్‌లో లివింగ్‌స్టోన్ వేసిన ఐదో బంతికి మిల్లర్ (4) బౌల్డ్ అయ్యాడు. 15వ ఓవర్‌లో మూడో బంతికి ఫోర్ బాదిన సాయి సుదర్శన్.. నాలుగో బంతికి బౌల్డ్ అయ్యాడు. ఆ వెంటనే 16వ ఓవర్‌లో హర్షల్ పటేల్ వేసిన రెండో బంతికి ఒమర్జాయ్ (13) క్యాచ్ ఔటయ్యాడు. దీంతో గుజరాత్ పరుగుల వేగం తగ్గింది. ఒక రకంగా కష్టాల్లోకి వెళ్లిపోయింది. కష్టకాలంలో క్రీజులోకి వచ్చిన రాహుల్ తెవాటియా (32) విజృంభించాడు. ఇక గుజరాత్ విజయం ఖాయమైందని అనుకుంటున్న తరుణంలో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. 19వ ఓవర్‌లో గుజరాత్ రెండు వికెట్లను కోల్పోయింది. 19వ ఓవర్‌లో మొదటి బంతికి షారుక్‌ఖాన్ (4), చివరి బంతికి రషీద్‌ఖాన్ (3) ఔటయ్యారు. అయినప్పటికీ తెవాటియా నిలకడగా ఆడి టార్గెట్‌ను చేధించాడు. పంజాబ్ బౌలర్లలో హర్షల్ పటేల్ మూడు వికెట్లు, లివింగ్‌స్టోన్ రెండు వికెట్లు పడగొట్టారు. అర్ష్‌దీప్, శామ్ కరన్ చెరో వికెట్ తీశారు.

## వింత స్నేహం.. కుక్క, పిల్లి మధ్య ఫన్నీ గేమ్స్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రెండు వేర్వేరు జాతులకు చెందిన జంతువులు స్నేహంగా ఉండటం మనం అరుదుగా చూస్తూ ఉంటాం. పిల్లి- ఎలుక, కుక్క-పులి, కోతి-కుక్క, కుక్క-గుర్రం ఇలా పొంతన కుదరదు అనుకునే జంతువులు స్నేహంతో ఒక్కటై మనల్ని ఆశ్చర్యపరుస్తూనే ఉన్నాయి. సాధారణంగా కుక్కను చూస్తే పిల్లి అంతదూరం పారిపోతుంది.ఎందుకంటే ఈ రెండూ బద్ధ విరోద జీవులు. తేడా వస్తే కుక్కకు పిల్లి ఆహారంగా మారిపోతుంది. అందుకే కుక్కలను చూస్తే పిల్లులు హడలిపోతాయి. అయితే కొన్ని సందర్భాల్లో మాత్రం పిల్లులు, కుక్కలు స్నేహితులుగా కూడా మారిపోతాయి. ఇక్కడ కూడా అదే జరిగింది. ఎడపల్లి మండలంలోని బాపునగర్ గ్రామంలోని సాయిబాబా ఆలయ వద్ద ఓ ఇంట్లో పిల్లిని సాదుతున్నారు. అలాగే ఆలయం వద్ద ఓ కుక్క ఉంటోంది. నిజ జీవితంలో ఇవి రెండూ బద్ధ విరోద జీవులు.కానీ ఇక్కడ మాత్రం ఈ రెండింటి మధ్య స్నేహం చిగురించింది. అయితే, వీటి స్నేహం చాలా సరదాగా, ఫన్నీగా ఉంటుంది. ఇవి చేసే అల్లరిగా మామూలుగా ఉండదు. ఆ స్నేహం ఎలా ఉంటుందంటే టామ్ అండ్ జెర్రీ మాదిరిగా. ఇక్కడ రెండు విరుద్ధ జీవులు ఒకదానికొకటి వెంట తిరుగుతూ ఉంటే టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్ ఫొటో క్లిక్ మనిపించారు.

## నాలుగేళ్ల డిగ్రీతో నేరుగా పిహెచ్‌డి

**న్యూఢిల్లీ :** నాలుగు సంవత్సరాల బ్యాచులర్స్‌డిగ్రీ, 75 శాతం మార్కుల ఉత్తీర్ణత ఉంటే ఇక ఎవరైనా నేరుగా పిహెచ్‌డిలో చేరవచ్చు. ఈ అవకాశాన్ని యుజిసి కల్పించింది.ఈ అర్హతలు ఉన్న విద్యార్థులు జాతీయ అర్హత పరీక్ష (నెట్)కు హాజరయ్యి తద్వారా ఎంచుకున్న అంశంలో పిహెచ్‌డి విద్యాభాస్యానికి అర్హత సాధించుకోవచ్చునని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ఛైర్మన్ జగదీష్ కుమార్ తెలిపారు. వచ్చే జూన్ సెషన్ నుంచే ఈ నూతన మార్పు అమలులోకి వస్తుందని ఆయన వివరించారు. జూనియర్ ఫెలోషిప్ (జెఆర్‌ఎఫ్) ఉండి కానీ లేకుండా కానీ పిహెచ్‌డిలో చేరేందుకు నాలుగు సంవత్సరాల గ్రాడ్యుయెట్ కోర్సులో నిర్ణీత 75 శాతం మార్కులు, లేదా సమాన గ్రేడ్ అవసరం అని వివరించారు. ఇప్పటివరకూ అభ్యర్థులు నెట్‌కు హాజరు కావాలంటే మాస్టర్స్ డీగ్రీ (పిజి) ఉండి, ఇం దులో కనీసం 55 శాతం మార్కులు పొంది ఉండాలి. ఇప్పుడు ఈ నిబంధనల్లో మార్పు తీసుకువచ్చారు. నాలుగేళ్ల డిగ్రీని అర్హతగా మార్చా రు. నాలుగేళ్ల డిగ్రీ లేదా ఎనిమిది సెమిస్టర్లతో కూడిన పట్టాను పొందితే, ఖరారు చేసిన మార్కులతో పాసయిన వారికి నెట్ ద్వారా దక్కే పాయింట్ల ప్రాతిపదికన ఎంచుకున్న సబ్జెక్టులలో డాక్టరేట్ డిగ్రీలకు వీలు కల్పించడం జరుగుతుందని యుజిసి ఛైర్మన్ చెప్పారు. ఇక ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిల (నాన్ క్రిమీలేయర్) వారికి, దివ్యాంగులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి మార్కులలో 5 శాతం మేర సడలింపు ఉంటుంది. యుజిసి ఎప్పటికప్పుడు తీసుకునే నిర్ణయాల ప్రాతిపదికన ఈ పిహెచ్‌డి అర్హత సడలింపు ప్రకటన వెలువరించారు. నాలుగేళ్ల డిగ్రీ చివరిలేదా ఎనిమిదవ సెమిస్టర్‌లో ఉన్న వారు కూడా సోమవారం నుంచి ఆరంభమయ్యే నెట్ దరఖాస్తుల ప్రక్రియలో తమ దరఖాస్తులు పంపించవచ్చునని జగదీష్‌కుమార్ తెలిపారు.

## ఉత్కంఠ పోరులో ఒక పరుగు తేడాతో బెంగళూరు ఓటమి

ఐపిఎల్ 17వ సీజన్ లో ఉత్కంఠభరిత పోరులో బెంగళూరుపై కోల్ కతా జట్టు విజయం సాధించింది. చివరి బంతి వరకు సాగిన ఈ మ్యాచ్ లో ఒక పరుగు తేడాతో బెంగళూరు ఓడిపోయింది. కోల్ కతా నిర్దేశించిన 223 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 221 పరుగులకు ఆలౌట్ అయ్యింది. బెంగళూరు బ్యాట్స్ మెన్లలో విల్ జాక్స్(55), రజత్ పటిదార్(52)లు అర్ధ శతకాలతో మెరవగా.. ప్రభుదేశాయ్(24), దినేష్ కార్తిక్(25), కరన్ శర్మ(20)లు మెరుపు మెరిపించినా లాభం లేకపోయింది. చివరి బంతికి బెంగళూరు జట్టుకు రెండు పరుగులు కావాలి. ఈ సమయంలో క్రీజులో ఉన్న ఫర్గుసన్ షాట్ కు యత్నించగా.. ఫీల్డర్ బంతి అందుకోవడంతో రెండో పరుగు తీసే క్రమంలో రనౌట్ అయ్యాడు. దీంతో కోల్ కతా ఒక పరుగు తేడాతో బెంగళూరును ఓడించింది.



# ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తారు..

**● బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

కాంగ్రెస్ కు ప్రజలు ఓటువేసి మోస పోయ్యామని తెలుసుకున్నారని బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరంగల్ జిల్లా వర్దన్నపేట మండలం కేంద్రంలో బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహాక సమావేశం తూళ్ళ కుమారస్వామి మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ... వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మారెపల్లి సుధీర్ కుమార్ 22న ఉదయం 11:00 గంటలకు నామినేషన్ వేస్తున్న సందర్భంగా కార్యకర్తలు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలలో వ్యతిరేకత మొదలైంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్తారన్నారు. కార్యకర్తలని ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన నేను మీ ముందు ఉంటా కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమములో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, గుజ్జగోపాల్ రావు, వర్ధన్నపేట మున్సిపల్ వైస్ చైర్మన్ కొమండ్ల ఎలేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
22-04-2024


# కేంద్రప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారు



## వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై యువత బీజేపీలో భారీగా చేరుతున్నారని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ డివిజన్ గుబ్బెటి తండకు చెందిన బీఆర్ఎస్ యువకులు బీజేపీలో చేరడంతో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ...

కేంద్రంలో మరోసారి బీజేపీ సర్కార్, తెలంగాణలో అత్యధిక ఎంపి సీట్లు రావడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఉచిత హామీలు హామీలకే పరిమితమయ్యారన్నారు. ఇచ్చిన హామీల వైపల్యాలను గడప గడపకు తీసుకెళ్లి ఓటు ద్వారా కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ 5వ డివిజన్ గుబ్బెటి తండకు చెందిన బీఆర్ఎస్ యువకులు బానోతు సర్బాన్, బానోత్ శ్రీనివాస్, అనిల్, సంపత్, బాలాజీ, ప్రవీణ్, బుడియా, లతో మరో 50 మంది యువకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మార్తినేని ధర్మరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి రాజేశ్వర్ రావు, ఏఎంసి డైరెక్టర్ గుడ్ల సుభాష్, బీజేపీ నాయకులు బన్న ప్రభాకర్, రామగోపాలపురం అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు నరేందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



పార్టీలో చేరిన వారికి కంటికి రెప్పలా కాపాడుకుందాం అలాగే మీరు కష్టపడి రాబోయే ఎన్నికల్లో వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర యకాంతం, జమాల్ పురం గ్రామానికి చెందిన ఐనవోలు గుడి మాజీ డైరెక్టర్ బండి సాయిలు, సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై ఆదివారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. మండల కేంద్రములో కంఠమహేశ్వర స్వామి సురామాంభ సమేత శ్రీ వనం ఎల్లమ్మ మైసమ్మ దేవతల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్, మండల, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి సేవానిధి చేయూత

## అందరికీ ఆదర్శం సేవానిధి మిత్ర బృందం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బీష్వాక శాంత బాబు దంపతుల పెద్ద కూతురు స్వాతి (31) అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు. బాబు స్థానిక గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికుడు కాగా, శాంత దినసరి కూలీ పనులు చేస్తూ ఉంటారు.కూతురు మృతి వార్త తెలుసుకున్న శాంతమ్మ చిన్ననాటి క్లాస్మేట్స్ సేవా నిధి మిత్రబృందం సభ్యులు ఆదివారం బాధిత కుటుంబాన్ని సందర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని, సానుభూతి తెలిపారు. స్వాతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవానిధి మిత్రబృందం ప్రతినిధులు, సెర్ప్ సిసి గోలి కొమురయ్య, నల్లబెల్లి మాజీ సర్పంచ్ ముత్యం సంపత్, సీనియర్ పాత్రికేయులు గజ్జల శ్రీనివాస్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డి.ఈ. మాలోత్ సుందర్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ చైర్మన్ చిరునోముల కృష్ణమూర్తి, ఆరెల్లి శ్రీనివాస్, బిర్రు యాకయ్య, మిర్యాలగూడ మంజుల, ఆశ వర్కర్ పూలమ్మ, వార్డు మెంబర్ బిర్రు గోపాల్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిలో బీజేపీ సహకారం



## వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరీ రమేష్


టైమ్స్ఆఫ్ వార్త - ఉమ్మడి వరంగల్ జిల్లా:

ఉమ్మడి వరంగల్ జిల్లాను అన్ని రకాల అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించిందని వరంగల్ బీజేపీ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 44,45వ డివిజన్ పరిధిలోని కుమ్మరిగూడెం, అయోధ్యపురం, కడిపికొండ, కొండపర్తి, రాంపేట గ్రామాల నుంచి సుమారు 500 మంది బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను వీడి, బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యపురంలో రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటయ్యాక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నయన్నారు.

నన్ను దీవించడం కోసం పెద్ద ఎత్తున వచ్చి బీజేపీపిలో చేరిన వారికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారి పేర్లు కొండపర్తి గ్రామ మాజీ ఎంపిటిసి, సర్పంచ్ పిట్టల కుమారస్వామి, మాజీ వార్డు సభ్యుడు మాదాసు వేణు, యాదవ సంఘం నాయకులు బైకాని రాజు, బీఆర్ఎస్ నాయకులు బొజ్జ చిరంజీవి, రాజేం దర్, వినయ్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ అధ్యక్షుడు మార్తినేని ధర్మరావు, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అనిత రంజిత్, అసెంబ్లీ కన్వీనర్ కేశవ రెడ్డి, పాక్స్ చైర్మన్ వనం రెడ్డి, జక్కు రమేష్ గౌడ్, ఐనవోలు టెంపుల్ మాజీ చైర్మన్ జైపాల్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు శివ, రమేష్ ప్యాక్ డైరెక్టర్ షణ్ముఖ రెడ్డి, నాయకులు దేవేందర్ రెడ్డి, బన్న ప్రభాకర్, యువనాయకులు, సోషల్ మీడియా నాయకులు రాణి తదితరులు పాల్గొన్నారు.

# నటుడు రఘుబాబుకు బెయిల్ మంజూరు





రోడ్డు ప్రమాదం కేసులో ప్రముఖ నటుడు రఘుబాబుకు శుక్రవారం బెయిల్ మంజూరు అయింది. ఈ నెల 17న నల్గొండ శివారులో రఘుబాబు కారు ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేశారు. నల్గొండ టూటౌన్ పోలీసులు రఘబాబును నేడు కోర్టులో హాజరుపరిచారు. రఘుబాబు వెంటనే బెయిల్ పై విడుదల అయ్యారు.

# గర్భవతి భార్యను తగులబెట్టిన కిరాతక భర్త

**అమృత్ సర్:** బాబా బకాల ప్రాంతంలోని బుల్లీ నంగల్ గ్రామంలో ఓ వ్యక్తి తన 23 ఏళ్ల గర్భవతి భార్యను ఆదివారం సజీవంగా తగులబెట్టాడని పోలీసులు తెలిపారు. భార్యతో పోట్లాడాక సుఖ్ దేవ్ సింగ్ తన భార్యను తగుల బెట్టాడు. ఇద్దరు కవలలకు జన్మనివ్వాల్సిన ఆరు నెలల గర్భవతి పింకీని అతడు మంచానికి కట్టేసి మరీ తగులబెట్టాడు. ఊరి సర్పంచ్ రిపోర్టు ఇచ్చాక పోలీసులు వచ్చేసరికి ఆమె కాలిన గాయాలతో చనిపోయింది. సుఖ్ దేవ్ పారిపోయినప్పటికీ అతడిపై హత్యా నేరం బుక్ చేసి పట్టుకున్నారు పోలీసులు. సుఖ్ దేవ్, పింకీ రెండున్నర ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నారు.

# పూసల బ్రదర్స్‌కు పూసల సంఘం ఘన సన్మానం

టైమ్స్ఆఫ్ వార్త - హైదరాబాద్



ఇటీవల మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని మహాత్మ జ్యోతిరావు పూలే రాష్ట్ర అవార్డును అందుకున్న పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి పసుపులేటి కరుణాకర్ లను ఆదివారం హైదరాబాదులోని ఎల్బీనగర్ లో తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూసల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూహొగత 30 సంవత్సరాల నుండి బిసి కుల సమస్యలతో పాటు పూసల కులస్తుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషిని గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాత్మ జ్యోతి రావు పూలే రాష్ట్ర అవార్డును అందించడం అభినందనీయమని అన్నారు. సంచార బిడ్డలను అవార్డుకు ఎంపిక చేసినందుకు ప్రభుత్వానికి వారు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్రంలో ఎంబీసీ జాబితాలో చేర్చి కేంద్రంలో డిఎన్టి జాబితాలో చేర్చుటకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి అజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి ప్రసాద్, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నూతన గంటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీఏ విద్యార్థిని దారుణ హత్య.



తన ప్రేమను నిరాకరించిందని నేహా హీరే మఠ (20) అనే విద్యార్థినిని ఫయాజ్ (24) అనే యువకుడు దారుణంగా హత్య చేసిన సంఘటనపై కర్ణాటకలో అనేక చోట్ల నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో హుబ్బళ్లిలో బాధిత కుటుంబాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పరామర్శించారు. విద్యార్థిని తండ్రి హుబ్బళ్లిధార్వాడ్ మున్సిపాలిటీ పరిధి లోని కాంగ్రెస్ కార్పొరేటర్ నిరంజన్ హీరేమఠ ఇంటికి నడ్డా వెళ్లి ఆ దంపతులకు ధైర్యం చెప్పారు. ఈ సంఘటన పై ముఖ్యమంత్రి సిద్ద రామయ్య చేసిన ప్రకటనలు దర్యాప్తును నీరు కార్చేలా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్ర పోలీస్‌లు దర్యాప్తు సరిగా చేయలేకుంటే ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. మరో వైపు నేహా హత్య సంఘటనను పలు ముస్లిం సంస్థలు తీవ్రంగా ఖండించాయి. విద్యార్థిని హత్యకు నిరసనగా ఏప్రిల్ 22 (సోమవారం) న స్థానికంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. ముస్లిం వర్గానికి చెందిన వ్యాపారులంతా సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు బంద్ పాటిస్తారని అంజుమన్ ఇ ఇస్లామ్ అధ్యక్షుడు ఇస్మాయిల్ టమట్గర్ వెల్లడించారు. ఏప్రిల్ 18న హుబ్బళ్లి లోని బీవీబీ కాలేజీ క్యాంపస్‌లో హుబ్బళ్లి పాలికె కార్పొరేటర్ నిరంజన్ హీరేమఠ కుమార్తె నేహా (23)ను ఫయాజ్ అనే యువకుడు కత్తితో పొడిచి చంపిన సంఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
22-04-2024



# ధాన్యంకు డబ్బులు ఇస్తరో లేరోనని

# ప్రైవేటుకు అమ్ముకొంటున్నారు..

మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రైతులు కష్టపడి ధాన్యం పండిస్తే కొనే నాథుడు లేని దుస్థితి నెలకొందని, రైతులు పండించిన ధాన్యంకు ప్రభుత్వం డబ్బులు ఇస్తదో లేదని రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు కు అమ్ముకొంటున్నారని, అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బిఆరెస్ సాగు నీరు ఇస్తే... కాంగ్రెసోళ్లు కన్నీళ్లు ఇస్తున్నారని బిఆరెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు బిఆరెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈద్ మిలాప్ మరియు బోధన్ నియోజకవర్గ బిఆరెస్ కార్యకర్తల సమావేశం ఆదివారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈమేరకు మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణేష్ గుప్తా, మాజీ ఎమ్మెల్సీ విజిగౌడ్, బోధన్ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు మొత్తం కూడా అబద్ధాలే అని వాటిని అమలు చేయలేని పరిస్థితి లో కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు. బీజేపీ హిందూ, ముస్లింలను విడదీస్తుందని అన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాజిరెడ్డి గోవర్ధన్ ఎక్కడ నిలబడ్డా గెలిచే సత్తా ఉన్నాడని అన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన420 హామీలు ఏవీ అమలయ్యే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడున్నది డూప్లికేట్ కాంగ్రెస్ పార్టీ అని ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ వైస్సార్ తోనే సచ్చిపోయిందని అన్నారు. బోధన్లో నిరంకుశ పాలన జరుగుతుందని నాయకులపై అవిశ్వాస తీర్మానాలు, ఇబ్బందులు పెట్టి పార్టీలో చేర్చుకొంటున్నారని, ఎంపీ అరవింద్ తో ఒప్పందం చేసుకొని అడ్డదారిలో సుదర్శన్ రెడ్డి గెలిచాడని అన్నారు. ఖబడ్దార్ సుదర్శన్ రెడ్డి మీ బెదిరింపులకు లొంగిపోయేది లేదని, కార్యకర్తలు అధైర్యపడవద్దని కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకొనేందుకు కేసీఆర్10 కోట్ల నిధిని ఏర్పాటు చేశారన్నారు. కాంగ్రెస్, బీజేపీ బిఆరెస్ కార్యకర్తలను ముట్టుకొంటే మాడి మసైపోతారన్నారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ ను ఎదిరించలేక అతని కొడుకుపై కేసులు పెట్టిస్తున్నారని ఇవన్నీ లెక్కరాసుకొని రిటర్న్ గిఫ్ట్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ అంటే420 అని పీసీసీ అధ్యక్షుడే బిఆరెస్ లైన్లో నిల్చున్నాడని, రేవంత్ రెడ్డి ఓయూట్యూబ్ ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. కేంద్రంలో మోడీ ఇజం, రేవంత్ రెడ్డి ది గూండా ఇజం, సుదర్శన్ రెడ్డిది రౌడీ ఇజమన్నారు. రేవంత్ రెడ్డి మాయమాటలు నమ్మి కాంగ్రెస్ కు ఓటు వేశారని, తాము పనిచేసి ఒడిపో యామన్నారు. కాంగ్రెస్ పార్టీ వస్తే మార్పు కనిపిస్తుందని చెప్పారని భగీరథ నీళ్లు, కరెంట్ బంద్ చేసి కాంగ్రెసోళ్లు మార్పు తెచ్చారని ఎద్దేవాచేశారు. బిఆరెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు ఒక్కొక్కరు 100 ఓట్లు వేయించాలని ఇక రెండోసారి మోసపోవడాని బోధన్ నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. ఇక ఎంపీ అరవింద్ విషయానికి వస్తే పసుపు బోర్డు 5 రోజుల్లో తెస్తానని, ఎన్ ఎస్ ఎఫ్ ఫ్యాక్టరీలను తెరిపిస్తానని చెప్పిన అరవింద్ కు ఇంకా5 రోజులు కాలేదా అని ప్రశ్నించారు. జిల్లాకు 5ఏండ్లు పట్టిన శనని ఫేక్, ఫ్రాడ్, ఫాల్స్ ఎంపీ అరవిందన్నారు. సోషల్ మీడియా అరవింద్ కు ఇంకా ఓటయ్యాలా అని ప్రశ్నించారు. లక్ష ఇండ్ల అరవింద్ హామీ ఎటుపోయిందని ప్రశ్నించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న జీవన్ రెడ్డి జిల్లాలో ఏఒక్కరోజైన తిరిగాడా, ఎక్కడైనా నిధులు ఇచ్చాడా? లేదే అలాంటి జీవన్ రెడ్డికి ఎందుకు ఓటయ్యాలని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ చాలా వీక్ గా ఉందని, బీజేపీని ఓడించేది కేవలం బిఆరెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ మూడొస్తానంలోకి వెళుతుందని చెప్పారు. ప్రజలకోసం పోరాడే వాళ్లకు ఓటేయ్యాలని, అది కేవలం బిఆరెస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ విట్ఠల్ రావు, ఎంపీపీ శ్రీనివాస్, బిఆరెస్ పార్టీ ఎడపల్లి, రెంజల్ మండల అధ్యక్షుడు శ్రీరాం, భూమరెడ్డి, రవీందర్ యాదవ్, నర్సింగ్ రావు, నాయకులు సంజీవ్, రజాక్, ఆకుల శ్రీనివాస్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టెట్ దరఖాస్తులు 2,86,386

ఉపాధ్యాయ అర్హత పరీక్ష దరఖాస్తు గడువు ముగిసింది. టెట్‌కు మొత్తం 2,86,386 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు టెట్ కన్వీనర్ తెలిపారు. పేపర్ 1కు 99,958 దరఖాస్తులు రాగా.. పేపర్ 2కు 1,86,428 వచ్చాయి. పేపర్ 2కు అత్యధికంగా నల్గొండ జిల్లాలో 9,162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, ములుగు జిల్లాలో 1,888 మంది దరఖాస్తు చేసుకున్నారు. అలాగే పేపర్ 1కు వికారాబాద్ జిల్లాలో అత్యధికంగా 5,879 మంది దరఖాస్తు చేసుకోగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అత్యల్పంగా 771 మంది దరఖాస్తు చేసుకున్నట్లు కన్వీనర్ తెలిపారు. 2016లో టెట్‌కు 3.40 లక్షల దరఖాస్తులు రాగా, 2017లో 3.29 లక్షలు, 2022లో 3.79 లక్షలు, 2023లో 2.83 దరఖాస్తులు వచ్చాయి. మే 20 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో టెట్ పరీక్ష జరుగనుంది. ఉదయం 9 నుంచి 11.30 వరకు పేపర్ 1, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు పేపర్ 2 పరీక్ష ఉంటుంది. మే 15వ తేదీన హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెట్ ఫలితాలను జూన్ 12వ తేదీన విడుదల చేయనున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2012 నుంచి, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత 2015 నుంచి ఉపాధ్యాయ అర్హత పరీక్షను విద్యాశాఖ నిర్వహిస్తోంది. రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు 2.50 లక్షల మంది అభ్యర్థులు టెట్‌కు అర్హత సాధించారు. ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్‌సిలో టెట్‌కు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. దీంతో కొత్తగా బి.ఇడి, డి.ఇడి పాసైన అభ్యర్థులతోపాటు గతంలో టెట్ పాసైన వారు సైతం మార్కులు పెంచుకునేందుకు ఈ పరీక్ష నిర్వహించిన ప్రతిసారీ రాస్తుంటారు. ఈ సారి పది రోజుల దరఖాస్తు గడువు పెంచగా అదనంగా 80 వేల మంది అభ్యర్థులు కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.

## కాంగ్రెస్ బిఆర్‌ఎస్ లకు బిగ్ షాక్

### మాజీ ఎంపిపి ఆధ్వర్యంలో బిజెపి లోకి చేరికలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



రానున్న పార్లమెంటు ఎన్నికల ముందు అధికార కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష బిఆర్‌ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆదివారం రాయపర్తి మండలం ఊకల్లు గ్రామంలో మాజీ ఎంపిపి నాగపురి రాంబాబు ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రాంబాబు బిజెపి కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మళ్ళి దేశానికి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని అన్నారు. పార్టీలో చేరిన వారు బండపల్లి యాకయ్య, పాల రాంమూర్తి, కత్తి వెంకన్న, దీకొండ నరహరి, దికోండ రత్నాకర్, దామరశెట్టి లచ్చయ్య, ఆగయ్య, శ్రీరాములు, యాకయ్య, సాయిలు వీరితో పాటు దాదాపు 20మంది పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సినియర్ నాయకులు మురళి మనోహర్, పెద్దోజ్ వీరబ్రహ్మం, బాల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మందు బాబులకు బ్యాడ్ న్యూస్..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మందుబాబులకు హైదరాబాద్ నగర పోలీసులు బ్యాడ్ న్యూస్ చెప్పారు. (23-04-2024) హనుమాన్ జయంతి సందర్భంగా నగర వ్యాప్తంగా మద్యం దుకాణాలు, బార్లు మూసి వేయాలని అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా దుకాణాలు తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే సంబంధిత అధికారులు ఆయా ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగానే మద్యం విక్రయాలను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. పర్వదినాలు, పండుగ దినాల్లో రాష్ట్రంలో మద్యం షాపులు మూసివేయడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే లోక్ సభ ఎన్నికలు కూడా ఉండటంతో ఎలాంటి వివాదాలు, మత ఘర్షణలకు తావు ఉండకూడదని పోలీసు శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

## దేశంలో 90 శాతం నిరుద్యోగ యువత

(మొదటి పేజీ తరువాయి)..

నియంత పాలనకు చరమగీతం పాడాలని జారండ్ సీఎం చంపై సోరెన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఢిల్లీ, జారండ్‌లో ఏం జరిగిందో ప్రతి ఒక్కరికీ తెలిసిందేనన్నారు. ఈ ర్యాలీ ద్వారా కేంద్రంలోని నియంత వైఖరిని బహిర్గతం చేస్తామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని తొలి నుంచి అస్థిర పరిచేందుకు కేంద్రం ప్రయత్నించిందని ఆరోపించారు. ఆ క్రమంలో తుదకు హేమంత్‌ను జైలుకు పంపారన్నారు. ఢిల్లీ ప్రజలకు సైతం ఇదే తరహా అనుభవం ఎదురైందన్నారు.

నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ర్యాలీలో మాట్లాడుతూ "ప్రతి రాష్ట్రానికి దాని స్వంత భాష ఉంటుంది. మనమందరం కలిసినప్పుడే భారతదేశం అవుతుంది. ఈ దేశ సౌందర్యం రంగులతో నిండి ఉంది. ఈ రంగులన్నింటినీ ఏకం చేసేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. నేను ముస్లింని, అయినా గాంధీ, నెహ్రూ వంటి ఇండియా నాయకులను అంగీకరిస్తున్నాను. మీరు దేశాన్ని గౌరవించాలను కుంటే, ఎన్నికల సమయంలో ఇండియా ఫోరానికి ఓటు వేయండి. దీని ద్వారానే మనం దేశాన్ని రక్షించగలం" అని అన్నారు.

### రాజ్యాంగాన్ని ఎవరూ మార్చలేరు: తేజస్వి

బీహార్ మాజీ డిప్యూటీ సీఎం, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ "బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని పదే పదే మార్చాలని మాట్లాడుతున్నారు. ఇది బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, ఎవరో యాదృచ్ఛిక బాబా కాదు. దాన్ని మార్చే శక్తి ఎవరికీ లేదు. బీహార్‌లో కూడా రాజ్యాంగాన్ని మార్చుతామని వారి మంత్రులు, అభ్యర్థులు నిరంతరం చెబుతున్నారు. దేశ ప్రజలు వీరిని అంతమొందిస్తారు" అని విమర్శించారు.

### బీజేపీ నిష్క్రమణ ఖాయం: అఖిలేశ్ యాదవ్

యూపీ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ హామీపై టార్గెట్ చేశారు. ఇంతకు ముందు ఇలాంటి వ్యక్తులు ఎన్నో ప్రకటనలు చేశారని అన్నారు. ఇప్పుడు గ్యారంటీతో వస్తున్నారు. అయితే దేశ ప్రజలు రాజ్యాంగం హామీని కోరుకుంటున్నారే తప్ప బీజేపీ హామీని కాదని అన్నారు. ఇక్కడ ప్రజలే నిర్ణయం తీసుకుంటే బీజేపీ నిష్క్రమణ ఖాయమని అన్నారు. "ఇది లార్డ్ బిర్సా ముండా భూమి. ఇక్కడి ప్రజలు ఎప్పుడూ భయపడలేదు. తలవంచలేదు. ఓటు వేయడానికి వెళ్లినప్పుడు మీ చరిత్రను గుర్తుంచుకోవాలి. వారు మీకు ఏమి చేశారో కూడా గుర్తుంచుకోండి. ఈసారి ఓటు వేయడానికి వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఓటు వేయండి" అని పిలుపునిచ్చారు. ఎలక్టోరల్ బాండ్స్ బహిర్గతం అయినప్పుడు బీజేపీ బండారం బయటపడిందని అన్నారు. అత్యధిక విరాళాలు సేకరించిన ప్రభుత్వం ఇదేనని, అందువల్ల నేడు దేశ రాజ్యాంగాన్ని రక్షించడం చాలా ముఖ్యమైనదిగా మారిందని అన్నారు. మీరు సరైన నిర్ణయం తీసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. 2014లో వచ్చిన వారు 2024లో వెళ్లిపోతారని అఖిలేష్ యాదవ్ అన్నారు. మన దేశాన్ని పదేండ్లలో వెనక్కి నెట్టడానికి కృషి చేసిన వారి వీడ్కోలు కూడా అంతే సందడిగా ఉండేలా అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## భానుడి సెగ..వరుణుడి పగ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉమ్మడి ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో ఆ దివారం సాయంత్రం వర్షం బీభత్సం సృష్టించిం ది. ఈ వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్న ప్రజలకు చాలా రోజుల తరువాత కురిసిన వర్షంతో ప్రజలు ఊరట చెందినప్పటికీ భద్రా ద్రి కొత్తగూడెంలో ఉరుములు, మెరుపులతో గాలి దూ మారంతో కూడిన వర్షం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. బలంగా వీచిన గాలులకు రో డ్ల పై వాహనాలు సైతం కొట్టుకుపోయాయి. కొత్తగూడెం జిల్లా కేంద్రంతోపాటు మణుగూర్, ఇల్లెం దు, భద్రాచలం ఏరియాతో పాటు దాదాపు అన్ని ప్రాంతాల్లో భారీ ఈదురు గాలులు, కుండపోత వర్షం కురిసింది. కొన్నిచోట్ల వడగండ్ల వాన పడిం ది.. జిల్లా కేంద్రంలో బలమైన గాలుల కారణంగా ఇంటిపై కప్పు రేకులు, సైన్ బోర్డులు, కటౌట్‌లు ఎగిరిపడ్డాయి.. పలు ఇళ్ళు ధ్వంసమయ్యాయి. సాయంత్రం 5 గంటల నుంచి ఉరుములు, మెరుపులతో కుడిన వర్షంతో రోడ్లు జలమయంగా మా రాయి. చాలా చోట్ల చెట్లు, కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సింగరేణి మండలం, ఖమ్మం, ఇల్లెందు రహదారి, గిద్దెవారి గూడెం స్టేజ్ వద్ద కురిసిన వర్షానికి భారీ వృక్షం రోడ్డుకి అడ్డంగా పడి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కరకగూడెంలో ఇళ్ళపై ఉన్న రేకులు కొట్టుకుపోయాయి. ఖమ్మం జిల్లాలో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో ఒకేసారి వాతావరణం చలబడటంతో ప్రజలు ఆహ్లాదం పొందారు. కూసుమంచి మండలంలో తాటి చెట్టుపై పిడుగు పడింది. దీంతో భారీ శబ్దానికి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమీపంలో ప్రజలెవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఏదేమైనా గత నెల రోజులుగా భానుడి ప్రతాపానికి తల్లడిల్లిన ప్రజలు ఆదివారం సాయంత్రం కురిసిన వర్షంతో కాస్త సేద తీరారు. అయితే పలు గ్రామాల్లో కళ్ళాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యం కొనుగోలు

### కేంద్రాల్లో ధాన్యం బస్తాలు కూడా తడిసిపోయాయి..

ఇదిలావుండగా, సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అకాల వర్షంతో అన్నదాత ఆగమాగం కాగా, గత కొన్ని రోజుల నుండి మండిపోతున్న భానుడి సెగల నుండి కొంత ఉపశమనం లభించింది. ఆదివారం సాయంత్రం ఉరుములతో కూడిన గాలి, దుమ్ము దుమారం రేపడంతో జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ మండలాలలో అకాల వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసి ముద్దవగా వాటిని రక్షించుకునే పనిలో అన్నదాతలు నిమగ్నమైనప్పటికీ ధాన్యం తడిసి ముద్దయిందని పలువురు బోరున విలపించారు. అకాల వర్షం కారణంగా రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. వర్షం కారణంగా సూర్యాపేటలోని అంజనాపురి కాలనీ వద్ద రోడ్డుపై చెట్టు విరిగి పడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. బీబీగూడెం సమీపంలోని రైస్ మిల్లు, మధుర వైన్స్ వద్ద చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి రోడ్డుపై పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

## ఆగస్టు 15కు తప్పకుండా రూ.2లక్షల రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)..



ఎర్రజెండా పోరాటాలు, సాయుధ రైతాంగ పోరాటాలు ఫలితంగానే నైజాం, రజాకార్లనుండి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి కలిగించాలని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఈ గడ్డ కోట పోరాటాలకు పూర్తిగడ్డ అని బానిసత్వానికి అడ్డంగా నిలబడి బాంచన్ దొర అనే దొర స్వభావానికి స్వస్తి పలికి, దొరల గడీలను పగలగొట్టి బంద విముక్తి కలిగించిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. 60 సంవత్సరాల ప్రజల ఆకాంక్ష, వేలాది మంది విద్యార్థుల ఆత్మ బలిదానాల ఇప్పుడు నీ మాట తల్లి సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కాగా ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్ తలుపులు పెట్టి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందని పార్లమెంట్ సాక్షిగా ప్రకటించిన నరేంద్ర మోడీ తెలంగాణలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు కోల్పోయారని ఆయన విమర్శించారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేడి కేసీఆర్ గడీలో పంది కన్నీళ్లు పెడుతున్న తల్లి తెలంగాణను కాంగ్రెస్ కార్యకర్తలు ఉద్యమించి బంధ విముక్తి చేసి ఇందిరామ్మ రాజ్య కాంగ్రెస్ ప్రభుత్వ స్థాపనకు నాంది పలికారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ప్రత్యేక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు ముఖ్యమంత్రి పదవి ఇచ్చిందని, ఈ పదవి నేను బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్న అనే తప్ప అహంకారంగా ఈనాడు చూడలేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో గొప్ప రాష్ట్రంగా గుర్తుండే విధంగా నిత్యం 18 గంటలపాటు అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తూ ఉంటున్నగా, సన్యాసి కేసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతానని పదేపదే ప్రకటించడం పట్ల ఆయన నిశ్చితంగా విమర్శించారు. నిధులు నీళ్ల నియామకాలు సాధించుకునేందుకు తెచ్చుకున్న తెలంగాణ ను బొందల గడ్డగా మార్చినందుకు, వందరోజుల ప్రజా పాలనలో 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు నిరుద్యోగులకు అందజేసినందులక, అక్కచెల్లెమ్మలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిన్నందుకా, గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇచ్చినందులకా, బీసీ జనాభా లెక్కలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నందులకా, ఎస్ సి వర్గీకరణకు కృషి చేస్తుంన్నందులకా, అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.. లేకపోతే ఫుల్ బాటిల్ సన్యాసి కేసిఆర్ లాగులో తొండలు విడిచి భువనగిరి సెంటర్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో కొట్టిపిస్తానని హెచ్చరించారు. టిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ నాకు మంచి మిత్రుడు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కెసిఆర్ కూతురు కవితకు మేలు కోసం మోడీతో బేరమాడిన కేసీఆర్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కామ్య మల్లేశంను ముందుంచి వెనుకబడిన తరగతుల గొల్ల కురుమలను మోసం చేసేందుకు పరోక్షంగా బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలిపించేందుకు కుయుక్తులు పడుతున్నాడని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ విషయాలను గొల్ల కురుమ సోదరులు తెలుసుకొని జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో కేసీఆర్ గుద్దులు గుద్ది టిఆర్ఎస్ వాళ్ళను గ్రామాల్లో రాకుండా గొల్ల కురుమ యాదవుల సోదరులు ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని రేవంత్ రెడ్డి భీమా వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ నన్ను, నా సోదరుడు రాజగోపాల్ రెడ్డి లను రాజకీయంగా పునర్జన్మనిచిందని వివరించారు. భువనగిరి జిల్లా కాంగ్రెస్కు కంచుకోట లాంటిదని, తాము భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించేందుకు పూర్తిస్థాయిలో దృష్టి సారించి ఉన్నామని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నన్ను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యల సాధన కోసం పార్లమెంట్‌లో గలం ఇప్పుతానన్ని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం చేపట్టిన రోడ్ షోలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మందుల శామ్యూల్ రాజగోపాల్ రెడ్డి మాల్ రెడ్డి రంగారెడ్డి వేముల వీరేశం, సిపిఐ నాయకులు పల్లా వెంకటరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఖమ్మం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ క్యాడర్ తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు రోడ్ షోలో పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066